01ATP20_01ATP20.qxd 20-07-2024 PM 10:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 21 జూలై 2024 పేజీలు : 04

పరామర్శ కోసం కాదు... ప్రచారం కోసమే వినుకొండకు జగన్ పర్యటన- ఎంఎల్ఏ

రాయదుర్గం రూరల్, జూలై 20 ప్రభాతవార్త: వినుకొండ పర్యటనలో వైసీపీ నాయకుడు రసీద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించకుండా కాదు ప్రచారం కోసమే తన పర్యటనకు వచ్చాడని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రసీద్ హత్యకు తెలుగుదేశం పార్టీకి ఏమైనా సంబంధం ఉందనా అని ఆయన ప్రశ్నించారు. ఈ హత్యకు రాజకీయ ప్రయోజనాల కోసం జగన్‌మోన్‌రెడ్డి వాడుకుంటున్నాడని, మైనార్టీలకు సంబందించిన రసీద్, జిల్లాన్ ఇరువురు ఒకే పార్టీ నాయకత్వంలో పనిచేశారన్నారు. గత ఏడాది ఏకాదశినాడే వారు గొడవపడ్డారని, అప్పట్లో ఆ ఇద్దరి మధ్య అక్కడ ఉన్న ఎమ్మెల్యే గొల్లబ్రహ్మనాయుడు సఖ్యత కుదుర్చి ఉంటే ఈ హత్య జరిగేదాకాదన్నారు. వారిద్దరి మధ్య ఉన్న విభేదాలు, ద్వేషాలు తెలుగుదేశం పార్టీకి ఏమి సంబందమన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యలకు రాజకీయ రంగు పుయ్యడం దిగజరుడు తనానికి ఫరాకాష్టేనన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుండి బయలుదేరి నప్పటి నుండి ప్రతి అడుగు, ప్రతిక్షణం పార్టీ ప్రచారం కోసం ఉపయోగించుకున్నాడన్నారు. రసీదు కుటుంబాన్ని పరామర్శించకుండా రాష్ట్ర పతి పరిపాలన ఏర్పాటుచేయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు చేతకాని వాడివని నీకు 11సీట్లకే ప్రజలు తీర్పు ఇచ్చినా ఇంకా బుద్ధిరాలేదా అని ఆయన పేర్కొన్నారు. పరిపాలనకు చేతికానీ అసమర్థుడివని, దుర్మార్గుడివని తెలుగు ప్రజలు గుర్తించి నీన్ను దించివేశారన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా, వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని,రైతుల సమస్యలపై మాట్లాడకుండా ఈ నెల 24వ తేదీన తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి డిల్లీకి పోతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీలు జరిగే సమయంలో ప్రజా సమస్యల పై మాట్లాడకుండా నీవు డిల్లీ బయలుదేరిపోతున్నావంటే ప్రజల సమస్యలపై నీకు ఎంతమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఓ పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్రంలో ఉండే సమస్యల గురించి మాట్లాడవచ్చని, పులివెందుల ఎమ్మెల్యేగా పులివెందుల గురించి మాట్లాడవచ్చని, ప్రజా సమస్యలు చర్చించడానికి వేదికగా అసెంబ్లీ అని అలాంటి వేదికను ఉపయోగించుకోకుండా పారిపోతున్నావంటే ప్రజాస్వామ్యం పై నీకు నమ్మలేదని స్పష్టమౌతోందన్నారు. శాసన సభ జరిగేటప్పుడు డిలీలో ధర్నాలు పెట్టుకోవాలని ప్రకటించావని, ఇది తెలుగుప్రజలను అవమానించడం తప్ప అమరొక్కటి కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో మీ పులివెందులలో కూడా ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. ఓ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నెరవేర్చకపోతే నీ స్థానం కూడా వచ్చే ఎన్నికల్లో గల్లతవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల మధ్యలో ఉండే అర్హత జగన్‌మోహన్‌రెడ్డి కోల్పోయాడనే విషయాలను ఆయన మాట్లాడుతున్న విధానాలు, వ్యవహారాలే అర్థమౌతున్నాయన్నారు. అసెంబ్లీలో లేకున్నా ప్రజల పక్షాన ప్రజా సమస్యలు చర్చించడంతో పాటు, వైసీపీ పాలనలో ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాలను, దుర్మార్గాలను, అవినీతిని, అవమానాలను, అసమర్థతను ప్రజలకు తెలియజెప్పడానికి శాసన సభను మంచి వేదికకగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీ ఉపయోగించుకుంటాయని ఆయన భరోసా ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత లేని వ్యక్తి, శాసన సభఅంటే గౌరవం లేని వ్యక్తి రాజకీయాల్లో కొనసాగడానికి అర్హుడు కాడని ఆయన అసెంబ్లీలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు హనుమంతు, హనుమంతరెడ్డి, నాయకులు పురుషోత్తం, కడ్డిపుడి మాబూ, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ.

ఊపిరి ఉన్నంత వరకు తాడిపత్రిలోనే ఉంటా..

- జిల్లా బహిష్కరణ చేసేందుకు జేసి ఎవరు..

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం సిటీ, జూలై 20 ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

నా ఊపిరి ఉన్నంత వరకు తాడిపత్రిలోనే ఉంటానని, నన్ను అభిమానించే వరాఇకి అన్ని వేళలా అండగాఉంటానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపెద్దారెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో జరిగిన గొడవల్లో హై కోర్టు తనకు షరతులతో కూడిన బైల్‌ను మంజూరు చేసిందని, షూరిటీలు అందించేందుకు గతంలోనే ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదని, శనివారం తాడిపత్రికి వెళ్లి షూరిటీలను పోలీస్‌స్టేషన్‌లో అందించడం జరిగిందన్నారు. తనతోపాటు జేసి ప్రభాకర్‌రెడ్డి, జేసి అస్మిస్‌తరెడ్డితోపాటు మరో 10 మందికిసైతం ఇవే గొడవల్లో బెయిల్ మంజూరు చేసినా ఇప్పటికీ షూరిటీలు అందించకుండా తాడిపత్రిలోనే ఉంటున్నారని, తాను పోలీసు వ్యవస్థను, పోలీసులను గౌరవించి హైకోర్టు షరతుల మేరకు నడుచుకుంటున్నానన్నారు. అయితే జేసి ప్రభాకర్‌రెడ్డి పోలీసులపైనే వాడిన భాష, ప్రవర్తన పోలీసులు కూడా అలవాటు చేసుకున్నట్లు ఉన్నారన్నారు. తనను తాడిపత్రి, జిల్లా, రాష్ట్ర బహిష్కరణ చేయాలని జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతున్నారని, తాడిపత్రి ఏమైనా జేసి కుటుంబ జాగీరా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా తనను తాడిపత్రి లోకి వస్తే పంచ ఊడగొట్టి కొడతానంటున్నారని, తానేమైనా వారి ఆస్తులలోకి, వారి జాగీరులోకి వెళ్లానా అని ప్రశ్నించారు. జేసి ప్రభాకర్‌రెడ్డి ఏమైనా పోలీసు అధికారా.. కలెక్టరా.. సీఎంమా.. జిల్లా బహిష్కరణ చేసేందుకని ఆయనకున్న అర్హత ఏమిటో ముందు చెప్పాలన్నారు. అంతేకాకుండా తమ అంతు చూస్తానని జేసి ప్రభాకర్‌రెడ్డి అంటున్నారని, అంతు చూస్తే చూపించుకోవడానికి, కొడితే కొట్టించుకోవడానికి నేనేమీ వారి ఇంట్లో పనివాడిని కాదని, వాళ్ల ఇంట్లో డ్రైవర్‌ని కాదని పేర్కొన్నారు. నాకు నీకు కుటుంబ సభ్యులు ఉన్నారని దానిని గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో మా సోదరుడిని చంపించావని, ఫ్యాక్షన్ వద్దనుకుని ఇంత కాలం ఉన్నామని, నన్ను నా కుటుంబ సభ్యులను చంపించుకోవడానికి సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. నన్ను చంపితే నాకు, మా అన్నకు కలిపి నలుగురు కుమారులు ఉన్నారని గుర్తుంచుకోవాలని, అర్థం చేసుకోకుంటే మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తాడిపత్రి ప్రశాంతత కోసం ప్రయత్నించాలని అక్కడి ప్రజలపై దాదాగిరి మంచిది కాదని సూచించారు. జేసి ప్రభాకర్‌రెడ్డి వాహనాల సీజ్‌లో తమ ప్రమేయం లేదని నిబంధనలకు విరుద్ధంగా ఉండటం వల్లే అధికారులు కేసులు నమోదు చేశారని, ఇప్పటికే ఆయా కేసుల్లో చార్జ్ షీట్‌లు నమోదై, ఈడి అటాచ్ కూడా అయ్యాయని, అయినప్పటికీ అధికారులు జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతున్న వాటిపై ఎందుకో స్పందించడం లేదన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని సజ్జల దిన్నె, కోమటి కుంట్లలో జరిగిన గొడవల్లో గాయబడ్డవారు కోమాలోకి వెళ్లినా స్టేషన్ బెయిల్, నాన్ బెయిలబుల్ కేసులను పోలీసులపై ఒత్తిడి తెచ్చి జేసి ప్రభాకర్‌రెడ్డి పెట్టించారని, రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యానికి ఇదే నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో 87వేల మంది ఓట్లు వేశారని, తన సానుభూతి పరులు, అభిమానుల కోసం తాను తాడిపత్రి ప్రాంతంలోనే అందుబాటులోనే ఉంటానని ఆయన పేర్కొన్నారు.

ఆటో డ్రైవర్ హత్య ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రత్న

మృతిచెందిన ఆటో డ్రైవర్

ధర్మవరం రూరల్, జూలై 20 ప్రభాతవార్త

ధర్మవరం మండలం సిసి కొత్తకోట సమీపంలో ఉడతరాళ్ల వద్ద శనివారం దుండగుల చేతిలో దారుణ హత్యకు గురైన సూర్యనారాయణ ఘటనా స్థలాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ధర్మవరం రూరల్ ఎస్సై నరేంద్ర తన సిబ్బందితో కలిసి పరిశీలించారు.

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రత్న

హతుడు సూర్యనారాయణను దుండగులు ఎందుకు హత్య చేశారు. హత్యఉ గల కారణాలు ఏమిటి అన్న వాటిపై జిల్లా ఎస్పీ వి.రత్న రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆరాదిశారు. హతుడుని దారుణ హత్యకు గురి చేసిన దోషులను డాగ్‌స్క్వాడ్ ద్వారా కానీ మరో ఏ కోణంలోనైనా త్వరగా ఆరా తీసి వెంటనే నింధితులను అదుపులోకి తీసుకోవాలని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ స్థానిక అధికారులకు పోలీసులకు సూచించారు.

పిల్లలకు ఇబ్బంది కలిగితే క్షమించేది లేదు

- వ్యాధులు వ్యపించకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలి

- భోజన, తాగునీరు, వసతుల విషయంలో రాజీ పడొద్దు

- బిసి సంక్షేమ హాస్టళ్లలోని సదుపాయాలపై మంత్రి సవిత ఆదేశాలు

మాట్లాడుతున్న మంత్రి సవిత

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

బిసి సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా బాధ్యులైన అధికారుల్ని ఉపేక్షించబోనని బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. వర్షాలు పడుతుండడం, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండడంతో తక్షణమే హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారుల్ని ఆదేశించారు. తాగునీరు, భోజనం, వసతుల విషయంలో రాజీ పడకుండా చూసుకోవాలన్నారు. మన ఇంట్లో పిల్లల్ని ఏ విధంగా చూసుకుంటామో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో హాస్టళ్లలోని పిల్లల విషయంలో అదే విధమైన శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటికే హాస్టల్‌లో పరిశీలన చేయగా, చాలా చోట్ల వసతులు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా డయేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాప్తి చేందు ప్రమాదం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై చాలా చోట్ల ఫిర్యాదులు అందాయి. వసతుల విషయంలో రాజీ పడే అధికారులను ఉపేక్షించబోనన్నారు. అన్ని హాస్టళ్లలో కూడా విధిగా నిర్వహణ చర్యలు తీసుకోవాలన్నారు.పరిశభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే వారు మరింత మెరుగ్గా చదువుకునే అవకాశం ఉంటుందని మంత్రి సవిత తెలిపారు.

టిడ్కో గృహాల స్థితిగతులపై సమగ్ర నివేదిక అందించండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సమాశేంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీసత్యసాయి జిల్లాలో టిడ్కో గృహాల స్థితిగతులపై సమగ్ర నివేదిక అందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారంస్థానిక కలెక్టరేట్‌లోనిమినీ కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన సమావేశంలో ఈ నెల 11వ తేదిన పుట్టపర్తి సాయిఅరామంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అభివృద్ధిపై పలు అంశాలపై ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాల సమగ్ర నివేదిక అందించాలనిఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాల్డఉతూ, జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయి? టిడ్కో గృహాలపై ఆరా తీశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, హౌసింగ్ అధికారుల బృందం కలసి గృహాలను పరిశీలించి అందకు సంబంధించిన పనులు పూర్తి చేయడానికి ఎంత మేరకు నిధులు అవసరమౌతాయి? ఎలాంటి చర్యలు తీసుకోవాలి? నివేదికలు అందించాలని ఆదేశించారు. కప్పలబండ, హిందూపురం, లేపాక్షి, మడకశిర, చిలమత్తూరులలో ఎపిఐఐసి క్రింద ఎలాంటి పనులు చేపట్టాలో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, చిత్రావతి డ్రైనేజి నీటిని వదలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎంతమేరకు నిధులు అవసరమో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో విస్తృతంగా రైతలుకు అవగాహన కార క్రమాలు చేపట్టాలన్నారు. రొద్దంలో నిరుపయోగంగా ఉన్న ప్రాథమి ఆరోగ్య కేంద్రాన్ని పునర్నిర్మించాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. రత్నగిరి, బైరామపురం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయాలని, వైద్యాధికారులను హెచ్చరించారు. నీరు చెట్టు పనుల బిల్లులు పెండింగ్‌పై ఆరా తీశారు. రత్నగిరి రిజర్వాయర్ రాళ్ళపల్లి, జిల్లేడు బండ రిజర్వాయర్ పనులపై ఆరాతీశారు. డిఆర్‌డిఎ, డ్వామా, జలజీవన్‌మిషన్, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పలు పనులపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్‌కుమార్, డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి వెంకటరమణా రెడ్డి, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్రనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునయ్య, జడ్ఎం సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ మంజువాణి, టిడ్కో ఇఇ మల్లికార్జున, హెచ్ఎన్ఎస్ ఎస్ఇ దేశ్‌నాయక్, హెచ్ఎన్ఎస్ ఇఇ మల్లికార్జున, జలవనరుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డి రాక..! రాజకీయ కాక..!

- ఎలాంటి రక్షణ లేకుండా తాడిపత్రికి చేరుకున్న పెద్దారెడ్డి - జేసీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన కేతిరెడ్డి

పోలీసు స్టేషన్ వద్ద తన లాయర్ ప్రభుకుమార్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మీడియాతో మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, జులై 20, ప్రభాతవార్త

పోలీసులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం తాడిపత్రికి చేరుకోవడం పట్టణంలో రాజకీయ కాకను రేపింది. తనకు హైకోర్టు తాడిపత్రి అల్లర్ల కేసులో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినప్పటికీ పోలీసులు జామీను తీసుకోకుండా 15 రోజులుగా కాలయాపన చేస్తుండటంతో ఆయన నేరుగా తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకోవడం ఉత్కంఠతకు దారితీసింది. పోలీసులకు జామీను అందజేసిన 15 రోజుల తర్వాత తాను స్వేచ్ఛగా తాడిపత్రిలో సంచరించవచ్చనే ఉద్దేశంతో తాన స్వయంగా తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్‌కు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. జామీను ప్రక్రియను అనంతపురంలోనే పూరి చేస్తామని తమ ఉన్నతాధికారులు తెలిపారని పోలీసులు వివరించడంతో ఆయన తిరిగి అనంతపురానికి బయలు దేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. తనతో పాటు బెయిలు మంజూరైన నిందితులు స్వేచ్ఛగా తాడిపత్రిలో తిరుగుతుంటే తనను మాత్రం తాడిపత్రికి రాకుండా చేస్తూ హైకోర్టు ఆదేశాలను పోలీసులు బేఖాతరు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను తాడిపత్రిలో అడుగు పెడితే పంచ ఊడదీసి కొడతామని, తనను జిల్లా బహిష్కరణ చేయాలని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించడం పట్ల ఆయన స్పందిస్తూ తాడిపత్రి ఏమైనా జేసీ కుటుంబపు జాగీరా అని, జేసీ ఏమైనా కలెక్టరా, సీఎమ్మా అంటూ అతని అర్హత ఎందో చెప్పి మాట్లాడాలని ఎద్దేవా మిగతా 2 లో...

అనంతలో వర్షాలు ఏవీ..?

నిండుకుండలా తయారైన తుంగభద్ర జలాశయం

- మేఘాల వైపే రైతులచూపు

- పలు జిల్లాల్లో భారీ వర్షాలు

- ఇక్కడ మాత్రం తుంపెరే..

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్ కష్టాలు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్నదాతలకు ఖరీఫ్ కష్టాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. విత్తనం వేయని రైతులు, విత్తనం వేసిన రైతులు మేఘాలవైపు చూస్తున్నారు. జులై నెలలో సరైన వర్షాలు రాకపోవడంతో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్ నెలలో మంచి వర్షాలు వచ్చినప్పటికీ జులై నెలలో వర్షాలు సరిగా రాకపోవడంతో ఇటు అనంతపురం జిల్లాలోనూ, అటు శ్రీ సత్యసాయి జిల్లాలోనూ రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. గత రెండు మూడు రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వంకలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆయా జిల్లాల్లో విపత్తు నివారణకు జిల్లా అధికార యంత్రాంగాలు ముందస్తు చర్యలు చేపట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురంజిల్లాల కలెక్టర్లు అధికారులతో ఇక్కడ ప్రత్యేక సమావేశం నిర్వహించి భారీ వర్షాలు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని ప్రకటనలు కూడా జారీ చేశారు. అయితే ఉమ్మడి అనంతపురంజిల్లాలో గత రెండు మూడు రోజులుగా మేఘాలు మిగతా 2 లో...

నేడు హెచ్ఎల్‌సీకు విడుదల కానున్న తుంగభద్ర జలాలు..!

- 20న సాయంత్రం 6 గంటల సమయానికి డ్యాంలో 68.776 టీఎంసీ నీరు - హెచ్ఎల్‌సీకు నీటి విడుదలతో జిల్లా ప్రజలకు తీరనున్న తాగునీటి కష్టాలు

ఉరవకొండ, జూలై 20 ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయం నుండి ఆదివారం (నేడు) హెచ్ఎల్‌సీకు నీటిని అధికారులు విడుదల చేయనున్నారు. తుంగభద్ర జలాశయానికి 105.788 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం ఉండగా జూలై 20వ తేదీ సాయంత్రం 6 గంటల సమయానికి జలాశయంలో నీటి మట్టం 66.776 (1622.55 అడుగులు) టీఎంసీలకు చేరింది. ఎగువ నుండి సగటున 1,03,787 క్యూసెక్కుల నీరు వచ్చి డ్యాంలో చేరుతోందని, డ్యాం నుండి కాలువకు 2,739 క్యూసెక్కుల నీరు వెళుతోందని తెలిపారు. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు 21న నీటిని విడుదల చేయాలంటూ హెచ్ఎల్‌సీ అధికారులు తుంగభద్ర మండలి (టీబీబీ) ఎస్ఈకు ఇండెంట్ లేఖ పంపిన విషయం తెలిసిందే. తొలుత 500 క్యూసెక్కులతో ప్రవాహాన్ని మొదలుపెట్టి 25వ తేదీ వరకు అదేస్థాయిని కొనసాగించాలని, 26 నుంచి 31 వరకు 750 క్యూసెక్కుల మేర పెంచాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈక్రమంలో ఆదివారం జలాశయం నుండి నీటిని విడుదల చేస్తే 22వ తేదీ రాత్రికి నీరు జిల్లా సరిహద్దుకు చేరే అవకాశం ఉంది. నీరు ప్రధాన కాలువ ద్వారా కణేకల్లులోని చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువుకు చేరనున్నాయి. అక్కడి నుండి నీటిని విడుదల చేసి జిల్లాలో తాగునీటి అవసరాల కోసం పీఏబీఆర్ జలాశయానికి, ఎంపీఆర్ జలాశయానికి, హెచ్ఎల్‌సీకు అనుబంధంగా ఉన్న గుంతకల్లు బ్రాంచి కెనాల్ (జీబీసీ)కు విడుదల చేయనున్నారు. హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల జరుగనుండటంతో జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, గుంతకల్లు తదితర నియోజకవర్గాలతోపాటు అనంతపురం నగరంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది.

తుంగభద్ర జలాశయం

అవినీతిని సహించేదిలేదు

-ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో జనసేన ఆగ్రహం

హిందూపురం టౌన్, జూలై 20 ప్రభాతవార్త

ఏఇతో మాట్లాడుతున్న ఆకుల ఉమేష్, తదితరులు

హిందూపురం మండలం ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఓ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఏంబుక్ రికార్డు మెజర్మెంట్‌లో పంచాయతీ కార్యదర్శుల వద్ద నుండి 10 శాతం పర్సంటేజీ వసూలు చేస్తుండడంపై వార్త దినపత్రికలో ఈ నెల 18న కథనం వెలువడిన విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలో శనివారం హిందూపురం జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, జనసేన నాయకులు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి వెళ్లి ఏఇని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి చోటు లేదని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ పారదర్శకంగా పాలన సాగాలనే సంకల్పాన్ని అధికారులు నీరు గారిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ హిందూపురం పట్టణఅధ్యక్షులు కొల్లకుంట శేఖర్, చక్రవర్తి, భాస్కర్, ప్రభు, లింగరాజు, మనోహర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

లేపాక్షి, జూలై 20 ప్రభాతవార్త

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏఒ శ్రీలత

మండలంలోని గ్రామాల్లో మొక్కజొన్న పంటను కత్తెరపురుగు ఆశిస్తోందని వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని మండల వ్యవసాయ అధికారి శ్రీలత రైతులకు తెలిపారు. శనివారంన గ్రామాల్లో మొక్కజొన్న మొక్కలను మండల వ్యవసాయాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటను ఆశించిన కత్తెరపురుగు నివారణకు అవసరమైన సూచనలు సలహాలు అందచేశారు. కత్తెర పురుగు నివారణకు ల్వార్వా దశలో ఎకరానికి ఒక లీటర్ వేపనూనెను పిచికారి చేయడం వల్ల కత్తెర పురుగు ఆకులను తినకుండా ఉంటాయన్నారు. వారానికి ఒక్కసారి చొప్పున మొక్కజొన్న మొక్కను రెండు, మూడుమార్లు వేపనూనె పిచికారి చేయడం వల్ల కత్తెర పురుగు నివారించవచ్చన్నారు. అదేవిధంగా ఎకరా మొక్కజొన్న పంటలో 10, 15 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయడం వల్ల కత్తెర పురుగును నివారించే అవకాశం వుందన్నారు. కత్తెర పురుగు మొక్కజొన్న పంటలో తక్కువగా వున్నప్పుడు ఇమామేక్టిన్ బెంజోనేట్ 80 గ్రాములు నీటితో కలిపి పిచికారి చేస్తే కత్తెర పురుగును నివారించవచ్చన్నారు. అదేవిధంగా కత్తెర పురుగు ఉధృతి అధికంగా వుంటే కోరాజిన్ 60 గ్రాములు నీటితో కలిపి పిచికారి చేయాల్సి వుంటుందన్నారు. మెటారహిజియం అనే ఫంగస్ ఎకరాకు ఒక కిలో వంతున పిచికారి చేస్తే ఆ ఫంగస్ కత్తెరపురుగు లోపలికి వెళ్లి చంపడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి ప్రయోగాత్మకంగా రైతులకు సూచించారు.

వేమిరెడ్డిని కిరాతకంగా చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

కళ్యాణదుర్గం టౌన్, జులై 20 ప్రభాతవార్త

మాట్లాడుతున్న దివ్యాంగుల జేఏసి నాయకులు

నిన్నటి రోజు విశాఖ జిల్లా, గాజు వాకలో ఒక వికలాం గుడైన వేమిరెడ్డిని గొంతు కోసి దారు ణంగా చంపేశారు. ఇలాంటివి రాష్ట్రంలో మరెక్కడ పునరా వృతం కాకుండా దివ్యాంగులపై జరుగుతున్న హత్యలను పూర్తిగా ఖండిస్తూ కళ్యాణదుర్గం దివ్యాంగుల జేఏసి తరుపున పూర్తిగా ఖండిస్తూ.. నిజంగా మనం అరణ్యంలో బ్రతుకుతున్నామా లేక జనసంచారం మధ్య బ్రుతకుతున్నామా అని అనుమానం కలుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లకు గంతలు కట్టుకున్నాయా ఒక్కసారి కళ్లు తెరిచి చూడండి వికలాంగులను కేవలం ఓట్లకు మాత్రమే పరిమితం చేస్తూ చూడటం రాజకీయ పార్టీలకు రాజకీయ నాయకులకు సభబేనా.. ఒక్కసారి కళ్లు తెరిచిచూడండి వికలాంగులపై జరుగుతున్న హత్యలను దాడులను ఖండించాల్సిన బాధ్యత మీకు లేదా..? మా దివ్యాంగులు రాజకీయ పార్టీలకు ఎప్పుడు అతీతంగా ఉంటారు. ఒకవేళ వేరు వేరు రాజకీయ పార్టీలలో దివ్యాంగులు ఉన్నారు. అంతే కేవలం పార్టీ మీద అభిమానంతోను లేక నాయకుని మీద అభిమానంతోను ఉంటాము, కానీ దివ్యాంగుకలు ఏదైనా సమస్య వస్తే మేమందరం ఒకటే తాటిపైకి వస్తాము.. కాబట్టి రాజకీయ నాయకులు మాపై జాలి, దయచూపించకండి, అత్యధిక ఓటింగ్ శాతంకలిగిన మా దివ్యాంగులను రక్షించాలని కోరారు.

ఆనాడు సాయం నేడు బాలుడు బడికి వచ్చాడు

శెట్టూరు, జులై 20 ప్రభాతవార్త

నాడు సాయం.. నేడు బడికి వచ్చిన బాలుడు దృశ్యం

మాకొడికి జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న బద్దేనాయక్ తన సేవాగుణాన్ని మరోసారి ప్రదర్శించారు. నాడు తాను చేసిన సాయానికి ఒక జీవవితం బాగుపడింది. ఒక కుటుంబానికి ఆనందం అందించింది. ఆనాడు సాయం చేసిన బాలుడు నేడు వైద్య చికిత్స చేసుకొని తిరిగి పాఠశాలకు రావడం విద్యార్థికి ఎంతో సంతోషాన్నిచ్చింది. చికిత్సకు డబ్బులులేక వైద్యంచేయించుకోలేని పరిస్థితు ల్లో మా మాస్టారు బద్దేనాయక్‌ని సాయం కోరగా స్పందించిన ఆయన వైద్య ఖఱ్చులకు సాయం చేశారు. వైద్యం చేయించుకొని నేడు పాఠశాలకు వచ్చాడు ఆ బాలుడు. వివరాల్లోకి వెళ్తే..మా కొడికి గ్రామానికి చెందిన శంకరప్ప, నీలమ్మ దంపతుల కుమారుడు ఆదిత్య 4వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి కుడికాలు, వెన్నెముఖ దెబ్బతిని నడవలేని స్థితిలో ఉండేవాడు. 15 రోజుల క్రితం ఉపాధ్యాయుడు బద్దేనాయక్ చికిత్స కోసం బెంగుళూరు వెళ్లడానికి ఆర్థిక సాయం చేశారు. ప్రతి నెల 12వ తేది ఆసుపత్రికి రావాలని డాక్టర్లు సూచించడంతో బెంగుళూరు వెళ్లడానికి సహాయం చేస్తానని బద్దేనాయక్ భరోసా ఇచ్చారు. చికిత్స అనంతరం విద్యార్థి ఆదిత్య నేడు పాఠశాలకు రావడంతో పాఠశాల హెచ్ఎం.భాస్కర్ ఉపాధ్యాయులు, బద్దేనాయక్ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఆసుపత్రికి వెళ్లడానికే ఇబ్బంది పడుతున్న తమకు ఆర్థిక సాయం చేసి మా బిడ్డ చదవడానికి పాఠశాలకు వచ్చేలా బద్దేనాయక్ సాయం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. మీసాయాన్ని మరువలేమని తెలియజేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి....

ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఫైల్‌ఫోటో

రాయదుర్గం, జూలై 20 ప్రభాతవార్త: పిఎంకెవివై 4.0మొదటి విడతలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల "స్కిల్ హబ్‌సెంటర్" నందు జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, డొమెస్టిక్, డేటా ఎంట్రి ఆపరేటర్ కోర్సులోన్ల మూడు నెలల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు పైన తెలిపిన కోర్సులలో ప్రవేశం పొంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. **స్కిల్‌హబ్‌సెంటర్స్ కోర్సుల వివరాలు....** జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, డొమెస్టిక్ డేటా ఎంట్రి ఆపరేటర్, ఎంబిఏ, ఎంకాం, డిగ్రీ, బిటెక్, డిప్లమో అర్హత కలిగి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదీ లోపు కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9182920381ను సంప్రదించాలని తెలిపారు.

సమన్వయంతో అండగా నిలుద్దాం... ఎంపిడిఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రఘునాథ్

డి.హీరేహాళ్, జూలై 20 ప్రభాతవార్త:

సమావేశంకు హాజరైన ఆయా శాఖల అధికారులు, సిబ్బంది....

వర్షాల వల్ల ప్రజలు ఎలాం టి ఇబ్బం దులు, కష్టాలు, నష్టాలు ఎదుర్కొకుండా మానవతావా దంతో అంద రం కలిసి సమి ష్టిగా పని చేద్దా మని ఎంపిడిఓ రఘునాథ్ పిలుపునిచ్చారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.బాల ఈశ్వర్‌రెడ్డితో కలిసి వర్షాలు, వరదల వల్ల కలిగే నష్టాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలపై అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు సమస్యలు ఎదుర్కొకుండా సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం కల్పించేందుకు మనమందరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు, విఆర్ఏలు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితర శాఖలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పంటలు నష్టపోకుండా అన్నదాతలను, పశువులు, గొర్రెలు, మేకల సంరక్షణకు కాపరులకు విపత్కర సమయంలో అండగా నిలుద్దామన్నారు. సమావేశంలో తీసుకోవాల్సిన అన్ని ముందస్తు చర్యల గురించి చర్చించడమైంది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్లుఎస్ ఏఈ హరికృష్ణ, నాగలాపురం పీహెచ్‌సి డాక్టర్ జస్వంత్, వ్యవసాయ అధికారి కిషోర్‌కుమార్‌రెడ్డి, ఈఓఆర్‌డి నాగభూషణం, డిప్యూటి తహసీల్దార్ బసవకుమార్ పాల్గొని తీసుకోవాల్సిన చర్యలు వివరించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి... ఎంఈఓ భవాని శంకర్

కణేకల్లు, జూలై 20 ప్రభాతవార్త:

మొక్కలు నాటుతున్న అధికారులు...

ఈ భూమి మీద జనజీవనం సాగించాలంటే వృక్షాలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని మండల విద్యాధికారి భవాని శంకర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం వనం కార్యక్రమం లో భాగంగా శనివారం మండల పరిధిలోని ఎన్.హనుమాపురం, కలేకుర్తి, కొత్తపల్లిలోని ఎంపియూపి పాఠశాల ఆవరణలో విద్యాధికారి భవాని శంకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భవాని శంకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని అభివృద్ధి పరచుకోవచ్చని తద్వారా గ్లోబల్ వార్మింగ్, ప్రకృతి వైపరీత్యాలను తగ్గించుకోవచ్చని, వృక్షో రక్షిత రక్షిత అన్నారు. ఇప్పుడు మనము మొక్కలు నాటకపోతే భావితరాలకు స్వచ్ఛమైన గాలి వాతావరణం వర్షం కనుమరుగు అవడం ఖాయమన్నారు. వ్యవసాయం సంక్షోభంలో నెట్టబడుతుందని, మనం పీల్చే గాలి కూడా కలుషితమై కాలుష్యమై వివిధ రోగాలు బారిన పడతామన్నారు. కావున విద్యార్థులందరూ తమ ఇండ్లలోని వాళ్లకు తమ ఇంటి పరిసరాలలో కూడా ఒక్కలు నాటాలని చెప్పి వారిని చైతన్యపరిచి కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి తమ వంతు సాయం చేయాలన్నారు. చెట్లు లేకపోతే సరైన సమయానికి మేఘాలు స్పందించక వర్షం కురవదని, వర్షం రాకపోతే రైతాంగం దెబ్బతింటుందని, రైతాంగం దెబ్బతింటే మనకి తినడానికి తిండి గింజలు కూడా కరువై తినడానికి అన్నం కరువై ప్రజలు అల్లాడుతారన్నారు. ఇలా మనం నాటే మొక్కలతోనే మన జీవన విధానం ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్ కేంద్రాలలో నిరుద్యోగులకు నైపుణ్యాల శిక్షణ

-పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమార్

కళ్యాణదుర్గం, జూలై 20 ప్రభాతవార్త

ప్రధానమంత్రి కౌశిల్ వికాస్ యోజన పథకం కింద స్కిల్ హబ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, చదువుకుని ఉపాధి లేకుండా ఉన్న నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ సర్వేయర్లు, అసిస్టెంట్ ఎలెక్ట్రిషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవపలపర్ కోర్సుల్లో 10వ తరగతి నుండి డిగ్రీ వరకూ చదువుకున్న నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఈనెల 22వ తేది నుండి కళాశాల స్కిల్ హబ్ కేంద్రంలో శిక్షణా కార్ యక్రమాన్ని ప్రారంభిస్తామని, రెండు,మూడు నెలల శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అసక్తిగల అభ్ యర్థులు మార్కుల జాబితా, అధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో కళాశాలలో సంప్రదించాలని విజ్ఞప్తి చేసారు. వివరాలకు 94408 61900,94907 16015,9701862179 నెంబర్లకు సంప్రతించవలెనని తెలిపారు.

పాఠశాలకు వెళుతున్న చిన్నారులను ఢీకొన్న ట్రాక్టర్....అక్కా తమ్ముడు మృతి...

రాయదుర్గం, జూలై 20 ప్రభాతవార్త:

మృతి చెందిన చిన్నారులు...

గుమ్మఘట్ట మండల పరిధిలోని ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు తన మామను వెంట ద్విచక్ర వాహనంలో రాయదుర్గంలోని నారాయణ ప్రైవేట్ పాఠశాలకు వస్తుండగా మార్గ మధ్యంలో ట్రాక్టర్ ఢీ కినడంతో రవితేజ(08), స్పందన(10) ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు బందువులు తెలిపిన వివరాల మేరకు గుమ్మఘట్ట మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున, గోవిందమ్మ దంపతుల కుమారుడు రవితేజ, మల్లేష్, లేపాక్షి దంపతులకు కుమార్తె స్పందన ఇరువురిని వాళ్ల మామ ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి పాఠశాలకు రావడానికి బయలుదేరి వచ్చారు. మార్గ మధ్యలో భూపసముద్రం నుండి రాయదుర్గం వైపు వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొనడంతో రవితేజ అక్కడిక్కడే మృతి చెందగా తీవ్ర గాయాల పాలైన స్పందనను స్థానికులు గమనించి వవెంటనే రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులు ఇరువురు సొంత అన్నదమ్ముళ్లు కావడం విశేషం. మృతి చెందిన చిన్నారులు అక్కా తమ్ముడు కావడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సంఘటన తెలిసిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరుకొని చిన్నారుల మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరయ్యారు. మృతి చెందిన చిన్నారులు రాయదుర్గం పట్టణంలోని నారాయణ ప్రైవేట్ పాఠశాలల్లో రవితేజ ఇంగ్లీష్ మీడియం మూడవ తరగతి, స్పందన ఐదవ తరగతి చదువుతున్నారు. దీంతో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు సెలవు ప్రకటించి చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సంఘటన పై గుమ్మఘట్ట పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు..

రాయదుర్గం రూరల్, జూలై 20 ప్రభాతవార్త: మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మినర సింహస్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంగాబిషేకం, తైలాబిషేకం, పుష్పాబిషేకం, పంచామృతాబిషేకం, మహామంగళహారతులు గౌరవాధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ ఆధ్వర్యంలో అర్చకులు సుబ్రమణ్యం స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలు, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తాదులు తరలివచ్చారు.

అక్రమ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు

- ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఆక్రమణల స్థలాలకు గుర్తులు వేసిన అధికారులు

కంబదూరు, జులై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రోడ్డు భవనాల శాఖ పరిధిలో ఉన్న స్థలంలో నిర్మాణాలు చేపట్టడం వలన చెక్‌పోస్ట్ నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులందాయి. ఈ మ ఏరకు రోడ్ల భవనాల శాఖ అధికారులు, రెవెన్యూ సర్వే అధికారులు కంబదూరులోనిరోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రికార్డు ప్రకారం రోడ్లు భవనాల శాఖ పరిధజలోకి వచ్చే స్థలంలో మార్కింగ్ వేశామన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని మీడియాకు తెలిపారు. ఈ సర్వేలో ఆర్ అండ్ బి ఎఈ గోవిందరాజులు, మండల సర్వేయర్ మణికాంత్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హత్యకేసు నిందితులను త్వరలోనే పట్టుకుంటాం

- జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, జులై 20, ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలం, కొత్తకోట గ్రామసమీపంలో శనివరాం ఉదయం జరిగిన చాకలి సూర్యనారాయణ హత్యకేసు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వెలిశల రత్న వెల్లడించారు. ఈ సంఘటను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వెంటనే నిందితులను పట్టుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ధర్మవరం ఇన్‌చార్జ్ డిఎస్‌పి బాబ్జాన్ సైదా నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఈ కేసును అన్నికోణాల్లో పరిశీలిస్తున్నామని, త్వరలోనే ఈ కేసును ఛేధించి నిందితులను పట్టుకుంటామన్నారు.

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పొడిగింపు

పుట్టపర్తి, జులై 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం పథకాన్ని 2024-25 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ ఈ నెల 12వ తేదిన జీవో ఎంఎస్ నెంబర్ 82ను విడుదల చేసినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల తెలియజేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ హెల్త్ స్కీం ద్వారా జర్నలిస్టులపై ఆధార పడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతి సారి రూ.2 లక్షల వరకు విలువ చేసే వైద్యసేవలు అందుతాయని, ఇలా సంవత్సరకాలంలో ఎన్నిసార్లు అయినా పరిమితి లేకుండా సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ద్వారా, జర్నలిస్టు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఇహెచ్ఎస్) తరహాలో వైద్యసేవలు పొందవచ్చన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్యసేవలలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత ఓపి సేవలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. కావున అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు తమ ఒరిజనల్ చలానా, అక్రిడేషన్ జిరాక్స్, హెల్త్ స్కీమ్ దరఖాస్తు, కుటుంబ సభ్యుల ఫోటోలు, ఆధార్ కార్డుల నకలు కాపీలను జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో పనివేళ్ళల్లో అందజేయాలని కోరారు. అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

అనంతలో వర్షాలు ఏవీ..?

మొదటిపేజి తరువాయి... కమ్ముకుంటున్నాయి కానీ వర్షాలు మాత్రం పడటం లేదు. అక్కడక్కడ తుంపెర పడి వర్షపు జల్లులు పడుతున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు వస్తే మనకు కూడా ఓ మోస్తారు వర్షాలు వస్తాయని, తద్వారా తమ కష్టాలు తీరుతాయని, అన్నదాతలు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలో 3,72,794 హెక్టార్ల సాధారణ విస్తీరణం కాగా, 80,000 హెక్టార్లు మాత్రమే సాగైంది. ఉమ్మడి అనంతపురంజిల్లాలో సబ్సిడి వేరుశనగ విత్తనాలు కూడా గతంలో మాదిరే భారీ ఎత్తున పంపిణీ చేశారు. అయినప్పటికీ వేరుశనగ విస్తీర్ణం కూడా తగ్గింది. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటు 61 మి.మీ వర్షం పడాల్సి ఉండగా 147 మి.మీ వర్షం పడింది. జులై నెలలో 42.7 వర్షం పడాల్సి ఉండగా 17.2 మి.మీ వర్షం పడింది. దీనిని బట్టి జులై నెలలో భారీగా వర్షం తగ్గిందని చెప్పవచ్చు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 66.6 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 148 మి.మీ వర్షం పడింది. జులైలో 70.9 మిమి వర్షం పడాల్సి ఉండగా 34.4 మి.మీ వర్షం పడింది. ఈ విధంగా జులై నెలలో తక్కువ వర్షం పడింది. జులై 15 తరువాత పంటలు సాగు చేస్తే ఎక్కువ దిగుబడి రాదని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటే తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్ద ఎత్తున శనిగలు, కంది, జొన్న, కొర్ర తదితర ఇతర విత్తనాలను సబ్సిడి ధరలతో అందించేందుకు కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తుంగభద్ర జలాశయంలోకి తగ్గని వరద నీరు : తుంగభద్ర జలాశయం పైభాగంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయంలోకి నీరు పోటెత్తుతోంది. గత పది రోజులుగా నీటి ప్రవాహం పెరుగుతూ వచ్చింది. శనివారం రోజు తుంగభద్ర జలాశయంలోకి సగటున 1,03,956 క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 2,739 క్యూసెక్కులు ఉంది. శుక్రవారం రోజు కర్ణాటకలోని కొన్ని కెనాల్స్‌కు నీరు విడుదల చేయగా ఆదివారం రోజు బళ్లారి, అనంతపురం జిల్లాలకు సంబంధించిన హెచ్ఎల్‌సి కెనాల్‌కు టిబి డ్యాం బోర్డు అధికారులు విడుదల చేయనున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి నదిలోకి నీరు విడుదల చేయలేదని, కాలువలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని, అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర జలాశయం పూర్తి నీటి మట్టం 105.788 టీఎంసీలు కాగా శనివారం నాటికి 68.776 టీఎంసీల నీరు చేరుకుంది. దీంతో తుంగభద్ర జలాశయం ప్రస్తుతం నిండు కుండలా తయారైంది. శనివారం ఉదయం టిబి డ్యాం అధికారులు పెద్ద ఎత్తున హెచ్చరికలు చేశారు. ఏ క్షణమైనా జలాశయం నిండిపోతుంది. లోతట్టు ప్రాంతాలకు నీరు విడుదల చేసే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతంలోని తుంగభద్ర నది పరివాహక ప్రాంతాల వారు అప్రత్తంగా ఉండాలని ఈ విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరికలు చేశారు. అయితే శనివారం సాయంత్రం వరకు తుంగభద్ర జలాశయం నుంచి నదిలోకి నీరు విడుదల చేయలేదు. ఏది ఏమైనా తుంగభద్ర జలాశయంలోకి ఎగువ ప్రాంతాల నుంచి నీరు భారీగా వస్తుండటం హర్షించ దగ్గ పరిణామం, రైతులను ఆనందానికి గురి చేస్తోంది.

పెద్దారెడ్డి రాక..! రాజకీయ కాక..!

మొదటిపేజి తరువాయి... చేశారు. ఈ ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలోని 87 వేల మంది తనకు మద్దతుగా నిలిచారని, వారి కోసం తాను తాడిపత్రిలోనే ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని ఆయన పేర్కొన్నారు.బీఎస్-3 వాహనాలకు సంబంధించిన కేసులో ఫిర్యాదు చేసింది సంబంధిత అధికారులే తప్ప తాము కాదని, ఇప్పుడు తనను, తన కుమారులను, అధికారులను బెదిరించే ధోరణిలో జేసీ మాట్లాడుతున్నాడని, ఆయన వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి అధికారులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. జేసీ బెదిరింపులకు, ప్రవర్తనకు పోలీసులు కూడా అలవాటు పడ్డారని ఆయన తెలిపారు. మీడియా ముఖంగా జేసీ మాట్లాడుతూ మా అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని, ప్రతిసారి మా అంతు చూస్తానంటే చూయించుకోవడానికి మేము మీ ఇంట్లో వంటమనుషులమో, అమాయకులమో కాదని పేర్కొన్నారు. నన్ను ఏదైనా చేస్తానంటే మీకు కూడా కుటుంబ సభ్యులున్నారనే విషయాన్ని జేసీ మరవొద్దని అన్నారు. నా ఊపిరి ఉన్నంత వరకు నన్ను నమ్ముకున్న వారికోసం తాడిపత్రిలోనే ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా వారి శ్రేయస్సు కోసం తాడిపత్రిలోనే ఉంటూ ప

03ATP20_03ATP20.qxd 20-07-2024 PM 10:13 Page 1

పాండురంగస్వామిని దర్శించుకున్న డిఎంహెచ్ఓ బ్రమరాంభికాదేవి

స్వామి వారిని దర్శించుకుని పూజలు చేపడుతున్న డిఎంహెచ్ఓ బ్రమరాంభికాదేవి

పామిడి, జులై 20 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం నందు శనివారం డిఎంహెచ్ఓ బ్రమరాంభికాదేవి ఈశ్వర్ రుక్మిని సమేత పాండు రంగస్వామిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కృష్ణయ్య ఆహ్వానం మేరకు శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆశాడమాస బ్రహ్మోత్సవాలకు హాజరైన డిఎంహెచ్ఓ బ్రమరాంభికాదేవి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన శ్రీ వారి కళ్యాణోత్సవానికి ఆమె హాజరయ్యారు. దేవాలయంలో భావసార క్షత్రీయులు, టిడిపి నాయకులు డిఎంహెచ్ఓ బ్రమరాంభికాదేవికి మంగళవాయిద్యాల మధ్య ఘనస్వాగతం పలికి సన్మానించారు. దేవాలయం నందు స్వామి వారికి ప్రత్యేక అలంకరణ పూజలు చేపట్టి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. వాహన సేవల్లో పాల్గొను భక్తజనులు కోరిన వరాలను ప్రసాదిస్తాడని శాస్త్రాలు చెబుతుండగా మంగళ వాయిద్యాలతో తమ ఇళ్ళ ముంగిటకు వస్తున్న శ్రీ పాండురంగస్వామిని ప్రజలు దర్శించుకుని పూజలను చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో డిఎంఓ ఓబులు, ఎడిఎంఓ సత్యనారాయణ, డిఎంహెచ్ఓ సిసి మల్లికార్జున, సభ్ యూనిట్ అధికారి వినయ్‌కుమార్, ఫార్మసీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సే.పవన్‌కుమార్, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, టి.టి.రమణ్‌రావు, ముసలిరెడ్డి, బొమ్మా మోహన్, శ్రీరాములు, భావసార క్షత్రీయులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై పోలీసుల దాడులు

- ఒకరి అరెస్టు.. 960 మద్యం బాటిళ్లు, రూ.25వేలు నగదు, కారు స్వాధీనం

పట్టుకున్న మద్యం బాటిళ్లను, నిందితున్ని చూపుతున్న పోలీసులు

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కెవి. మురళీకృష్ణ ఆదేశాల మేరకు శింగనమల పోలీసులు అక్రమ మద్యంపై దాడులు నిర్వ హించారు. ఒకరిని అరెస్టు చేసి 960 మద్యం బాటిళ్లు, రూ.25వేల నగదు, కారుస్వాధీనం చేసు కున్నారు. వివరాలు.. శింగనమల ఎస్ఐ శ్రీధర్, ఎస్సై చంద్రశేఖర్‌లకు పక్కా సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఉల్లికల్లు గ్రామం వద్ద దాడులు చేశారు. పెద్దపప్పూరు మండలం ఆమళ్లదిన్నె గ్రామానికి చెందిన నల్లాని శివప్రసాద్ తన కారులో అక్రమంగా వివిధ రకాల బ్రాండ్లకు సంబంధించి 180 ఎంఎల్ కల్గిన 960 బాటిళ్లను తరలిస్తున్నట్లు వెలుగు చూసింది. గోవా నుంచి అక్రమంగా తరలించి జిల్లాలోని పెద్దపప్పూరు, పరిసర గ్రామాల్లో అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. ఈ నేపథ్యంలో అతనిని అరెస్టు చేసి కారుతో సహా మద్యం బాటిళ్లు, నగదు సీజ్ చేశారు.

మొక్కలను బాధ్యతగా సంరక్షించాలి

మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ బివి.రమణ

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

నాటిన మొక్కలను నిత్యం బాధ్యతగా సంరక్షించాలని ఎంపిడిఓ బివి రమణ పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమం కింద మొక్కలను నాటారు. నాటిన మొక్కలను మహావృక్షాలుగా మార్చాలని, ఇందుకోసం నిరంతరం శ్రమించాలని ఆయన పేర్కొన్నారు. దత్తత తీసుకున్నవారు ప్రతినిత్యం నీరు పోసి మొక్కలు పెరిగి పెద్దయ్యే వరకు కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విజయ, ఏపిఓ శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ అక్బర్ వలి, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని జులా కాలువ ఎంపిపి పాఠశాలలో శనివారం ఎంపిడిఓ బివి రమణ, ఎంఈఓ నరసింహరాజు, ఏపిఓ శ్రీదేవి, ఈఓఆర్డి మురళీకృష్ణ, ఉపాధ్యాయులు హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు అందించండి

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో రంగస్థలం కళాకారులకు గుర్తింపు కార్డులు అందించి ఆదుకోవాలని వాల్మీ కళాకారుడు వాల్మీకి కుళ్లాయప్ప శనివారం జిల్లా పౌరసంబంధాల అధికారి గురుస్వామిశెట్టికి వినతిపత్రం అందచేశారు. జిల్లా సాంస్కృతిక అధికారులు 2023 అక్టోబర్‌లో కళాకారుల దరఖాస్తులను రాష్ట్ర రాజధాని విజయవాడలోని సాంస్కృతికశాఖ అధికారులచే పరిశీలించి గుర్తింపు కార్డులు మంజూరు చేస్తారని విజయవాడకు పంపారని, అప్పటి సాంస్కృతికశాఖామంత్రి ఆర్‌కె రోజా చేతుల మీదుగా కొంతమంది విజయవాడ రాజధాని పరిసర ప్రాంత కళాకారులకు మాత్రమే కళాకారుల గుర్తింపుకార్డులను ఇచ్చారని జిల్లాకు చెందిన కళాకారులకు గుర్తింపు కార్డులు అందించలేదని గుర్తింపుకార్డులు అందుకోకపోవడం వల్ల వారు పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవడానికి వీలులేకుండా వుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి రంగస్థలం కళాకారులకు గుర్తింపు కార్డులు అందచేసి వారికి అందించే పెన్షన్ 4 వేల నుండి 6 వేల రూపాయలను గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నూనె గింజల పంటల పై సమీక్ష సమావేశం

వేరుశనగ పంటల పై రైతులతో వివరాలను అడిగి తెలుసుకుంటున్న అధికారులు

బుక్కరాయసముద్రం జూలై 20 ప్రభాతవార్త

మండల పరిదిలోని ఓబులాపురం గ్రామంలో శనివారం భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ నూనెగింజల అభివృద్ధి విభాగం అధికారులు అవినాష్, శ్రీకాంత్ (అసిస్టెంట్ డైరెక్టర్స్) వారి ఆధ్వర్యంలో గ్రామంలోని రైతుల వేరుశనగ పంట పొలాలను సందర్శించి. రైతులతో మాట్లడుతూ వేరుశనిగ పంట విత్తన సమయం నుండి పంటకోత వరకు ఎంత పెట్టుబడి పెట్టుచున్నారని దిగుబడులు ఎంతవస్తా ఉన్నాయి సేద్యపు ఖర్చులకు విత్తనములకు, విత్తనశుద్ధికి కలుపు తీయడానికి ఎరు వులు పురుగమందులకు ఎంత ఖర్చుఅవుతుందని ఖరీప్ రబి సీజన్లు వారిగా అడిగి వ్రాతపూర్వకంగా వ్రాసుకున్నారు. ప్రభుత్వం అంది స్తున్న సబ్సిడీ విత్తనం అందుతున్నాయా లేదా సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లడుతూ గ్రామాల్లో సకాలంలో వర్షాలు కురవడం లేదని సాగుఖర్చులు పెరిగిపోతున్నాయి దిగుబడులు తగ్గిపోతు న్నాయి సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు వ్యక్తిగతంగా పనిముట్లు ఇవ్వాలని సూక్ష్మ పోషకాలు సబ్సిడీ పై అందజేయాలన్నారు. ఉపాది హామి పథకాన్ని వ్యవ సాయానికి అనుసందానంచేయాలన్నారు. జిల్లా వ్యవసాయధికారి ఉమామహేశ్వ రమ్మ మాట్లడుతూ ఈ నెల ఆఖరివరకు వేరుశనగ విత్తుకొనవచ్చని రాబోయే నాలుగు ఐదురోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిసెంట్ డైరెక్టర్ అనంతపురం డివిజన్ రవి, కేంద్ర వేరుశనగ పరిశోదన కేంద్రం అధిపతి అజయ్, మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్ళండి

- ఎంపీపీ భోగాతి మురళిమోహన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి.

పామిడి, జులై 20 ప్రభాతవార్త

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం సాధించటం ద్వారనే అభివృద్ధి వేగవంతం అవుతుందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి దిశగా అనంతరం రెవెన్యూ, వ్యవసాయం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, ఏపిసిపిడిసిఎల్, పంచాయితీ రాజ్, మహాత్మాగాంధీ ఉపాదిహామి పథకం శాఖల అధికారులు తమ తమ శాఖల పరిదిలో జరుగుతున్న జరుగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై వివరణ ఇచ్చారు. ఈసమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి, సిఐ రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి నారాయణరెడ్డి, ఈఓఆర్డి శశికళ, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏపిసిపిడిసిఎల్ ఏఈ మధుసూదన్, ఎంఈఓ జయానాయక్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోని ప్రతి వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయాలి

-కార్మికులను ఆదేశించిన కెకె కాలనీ పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా

వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా.

అనంతపురం రూరల్, జూలై 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని ప్రతి వాటర్ ట్యాంక్‌ను వారానికి ఒక్కసారి శుభ్రం చేయాలని పంచాయితీ కార్యదర్శి హెచ్.హిదయతుల్లా పంచాయితీ కార్మికులకు ఆదేశించారు. ఈ ఆయన మాట్లాడుతూ పంచాయితీ మొత్తం 10 మినీ సిస్టం వాటర్ ట్యాంకులు, 3 పెద్ద వాటర్‌ట్యాంకులు ఉన్నాయని మినీ సిస్టం వాటర ట్యాంకులను వారానికి ఒక్కసారి, అదే విధంగా పెద్ద వాటర్ ట్యాంకులను 15 రోజులు ఒక్క సారి ఖచ్చితంగా శుభ్రం చేసి ప్రజలకు నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజల ఆనారోగ్యాలను కాపాడడం మన భాద్యత అని ఆ విషయంను ప్రతి ఒక్క కార్మికుడు గుర్తుంచుకోవాలన్నారు. ఆదే విధంగా గ్రామంలోని ప్రతి డ్రైనేజీ కాలువ ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు.

బుక్కరాయసముద్రంలో డెంగ్యూ మాసోత్సవాలు

మురుగునీటిలో చేపలను వదులుతున్న అధికారులు

బుక్కరాయసముద్రం జూలై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం డెంగ్యూ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా ఆఫీసర్ ఓబులు, సహాయకార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లడుతూ వర్షపునీరు, మురికినీరు, నిలువ ఉన్నచోట గాంభూజియా చేపలను వదలడం ద్వారా లార్వాలను అవి తినేసి దోమల ఉత్పత్తిని అరికడుతాయన్నారు. నీరు నిల్వచోట చేపలను వదలాలని తెలిపారు. అన్ని సచివాలయాలకు ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా చేపలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ప్రైడే నిర్వహించి దోమల ఉత్పత్తిని అరికట్టాలన్నారు. ఇండ్ల చుట్టూ ప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాత టైర్లు, కొబ్బరిబొండాలు, పాత కూలర్లు మెదలగువాటిలో నీరు నిల్వ లేకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తహేరున్నిసా, సామాజిక కార్యకర్త మోహన్‌రావు, మలేరియా సబ్‌యూనిట్ అదికారి మద్దయ్య, శ్రీధర్‌మూర్తి, సిబ్బంది చెన్నమ్మ, నాగలక్ష్మిమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, సూపర్వైజర్లు ఈశ్వ రమ్మ, సత్య నారాయణ శాస్త్రి, జానీ రాజ్, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ, ఆనంద్ తదితిరులు పాల్గొ న్నారు.

ప్రజలకు అవగాహన కలిపస్తున్న దృశ్యం

లద్దె పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన

పంట పొలాలను పరిశీలిస్తున్న జేడిఏ సుబ్బారావు

కదిరి, జులై 20 ప్రభాతవార్త

ప్రస్తుత సీజన్‌లో వేరుశనగ పంటకు ఆకుముడత, లద్దెపురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం కదిరి మండల పరిధిలోని కుటాగుల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వేరుశనగ, కంది పంట పొలాలను అధికారులు పరిశీలించి అనంతరం రైతులకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి సుబ్బారావు మాట్లాడుతూ.. ఆకు ముడత, లద్దెపురుగు నివారణకు క్రినాల్‌పాస్ 2 ఎంఎల్, క్లోరిపై రిఫాం 2 ఎంఎల్, పొగాకు, లద్దెపురుగు నివారణకు పామిడిన్ కార్ ్ 1 గ్రాం, నవంబరెన్ 1ఎంఎల్, పిచికారి చేసి నివారణ చేసుకోవాలని సూచించారు. ట్రైకోడెర్మి మిరిడి ఫార్ములాను ఉపయోగించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, లావణ్య, రైతులు రామాంజినేయులు, రాజు, మండల స్థాయి అధికారులు, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

మొహరంనవేడుకల్లో పాల్గొన్న వర్ల శంకర్

వేడుకల్లో పాల్గొన్న వర్ల శంకర్

అమడగూరు, జూలై 20 ప్రభాతవార్త

మండలంలోని పూలకుంటపల్లి గ్రామంలో జరిగిన మొహరం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ కుటుంబసమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వుండాలని గ్రామ ప్రజలకు మంచి జరగాలని, స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికి వుండాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ముజావర్ సుభాన్, గ్రామపెద్దలు వెంకటరమణారెడ్డి, ప్రభు, అంజి, గొజ్జు వెంకటరెడ్డి, మిత్రులు షుకూర్, బషీర్, మహమ్మద్, అంజి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన శ్రీషిరిడిసాయిబాబా ఆలయం

శ్రీషిరిడిసాయిబాబా మందిరాన్ని అలంకరించిన దృశ్యం

యల్లనూరు, జూలై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆదివారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగసుందరంగా అలంకరించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలతో పాటు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీషిరిడిసాయినాథున్ని దర్శించుకుని బాబా కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 20 ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఈ నెల 28వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని జనసేన నాయకులు పేర్కొన్నారు. ప్రతి జనసైనికుడు, ప్రతి వీర మహిళలు సభ్యత్వ నమోదు చేసుకుని బీమా సదు పాయాన్ని పొందాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుళ్లాయప్ప, రవి సుధాకర్, వెంకటశేఖర్, నరేష్‌కుమార్, రాజశేఖర్, నాగరాజు, సురేష్, రాజకుళ్లాయప్ప, హరి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూలై 20 ప్రభాతవార్త

తాడిపత్రి ఐసిడిఎస్ సిడిపిఓ షాజిదాబేగం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నందలపాడులోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బాల్య వివాహాలు, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురించి అనర్థాల గురించి తెలియచేశారు. ప్రస్తుత సమాజంలో పిల్లలపై జరుగుతున్నటువంటి దాడుల గురించి విద్యార్థినీ, విద్యార్థులకు పలు జాగ్రత్తలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.లక్ష్మీదేవి, దస్తగిరమ్మ, ఐసిడిఎస్ ఔట్రిచ్‌వర్కర్ వాల్మీకి రమాదేవి, స్కూల్ హెచ్ఎం టి.తారకమ్మ, జిఎంఎస్ కె.నాగమణి, అంగన్‌వాడిటీచర్లు ముంతాజ్, తేజ, అనిత, హామీర, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన

వ్యాధి లక్షణాలను తెలుపుతున్న డిపిఎంఒ రామచంద్ర

యాడికి, జూలై 20 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో శనివారం డిపిఎంఒ రామచంద్ర కుష్టువ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, చెవులపై వీపుపై నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు దిబ్బడ ముక్కులో నుండి రక్తం కారడం, కాళ్లు చేతులు తిమ్మిర్లు, జోములు కలిగి వుండడం, చల్లని వేడి వస్తువులను గుర్తించకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, చేతివేళ్లు, కాలి వేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం తదితర లక్షణాలు కుష్టువ్యాధి చిహ్నాలని ఆసుపత్రికి వచ్చి సరైన వైద్యసేవలు పొందాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశేష అలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, జూలై 20 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం విశేష అలంకరణలో దర్శన మిచ్చారు. ఉదయం స్వామి వారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదే విధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్ యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చందనలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం

డెంగ్యూపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యాడికి, జూలై 20 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం మలేరియా, డెంగ్యూ వ్యాధులపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి చందన గ్రామంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దోమల కాటు నుండి ఎలా రక్షణ పొందాలో, పరిసరాల పరిశుభ్రతతో కలిగే ఫలితాల గురించి, మురుగునీటి నిల్వల ద్వారా కలిగే దుష్ఫలితాల గురించి తెలియచేశారు. అనంతరం రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ప్రాంత మలేరియా అధికారి శ్రీనివాసులు, రాయలచెరువు హెల్త్ సూపర్‌వైజర్ షబ్బీర్, ప్రధానోపాధ్యాయులు పవన్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి సైకిల్ అందజేత

తాడిపత్రిఅర్బన్, జూలై 20 ప్రభాతవార్త

విద్యార్థికి సైకిల్ అందచేసిన దృశ్యం

లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని పి.సురేష్ అనే విద్యార్థికి శనివారం సైకిల్ అంద చేశారు. విద్యార్థి సురేష్ భువనేశ్వర్ ఐఐటిలో సీటు సాధించాడు. విద్యార్థికి తండ్రి లేకపోవ డంతో పాటు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. క్యాంపస్‌లోని హాస్టల్ నుండి క్లాస్‌రూముకు వెళ్లేందుకు చాలా దూరం వుండడంతో నడిచి వెళ్లేందుకు చాలా ఇబ్బందిగా వుండడంతో లయన్స్‌క్లబ్ వారిని సంప్రదించి తనకు సైకిల్ ఇప్పించాలని కోరారు. స్పందించిన లయన్స్‌క్లబ్ వారు 6 వేల రూపాయల విలువ చేసే సైకిల్‌ను విద్యార్థికి అందచేశారు. దీంతో విద్యార్థి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ రాజానాయుడు, కిషోర్, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపట్ల గ్రామ ప్రజలకు అవగాహన

మురికి కాలువలలో బ్లీచింగ్, స్ప్రే చేస్తున్న వైద్య అధికారులు

నల్లచెరువు, జూలై 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలేపల్లి తండా, రాజమౌలపల్లి తండా గ్రామాలలో నల్లచెరువు వైద్య అధికారి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో సీజనల్‌పై వచ్చు వ్యాధుల పట్ల ముందు జాగ్రత్తలు పాటించాలని పలు గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వైద్య అధికారులు గ్రామంలో వైద్య శిభిరంతో పాటు ఫీవర్ సర్వే, లార్వా సర్వే జరిపించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు అలేఖ్య మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలకు ముందస్తు ఆరోగ్యం పట్ల చికెన్‌గున్యా, డెంగ్యూ, మలేరియా తదితర దోమలే కారణమని, అవి పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంప్ నందు 61 మంది చికిత్సలు జరిపించి 23 మంది రక్త నమూనాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్ యక్రమంలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, సూర్యనారాయణరెడ్డి, మున ్న, శ్రీనివాసరెడ్డి, రెడ్డెమ్మ, మలేరియా సిబ్బంది రామాంజులు, మహబూబ్‌బాషా, టెక్నీషియన్ శంకర్, ఏఎల్ఎస్‌పిలు తస్లీంబాను, హరిత, శాంతి, శ్రావణీ, మౌనిక, మాధురి, గాయత్రి, ఏఎన్‌యంలు ఈశ్వరమ్మ, షరీఫా, భాగ్యమ్మ, రోజా, వనజ, రుక్మిణీ, యోగి, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 20-07-2024 PM 10:14 Page 1

తెలంగాణ సీఎంని కలిసిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి

- కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్ (కెజిఎఫ్) 2024లో పాల్గొన్న దగ్గుపాటి
- దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

కెజిఎఫ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి దృశ్యం

అనంతపురం అర్బన్,జులై 20 ప్రభాతవార్త

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి కన్వెన్షన్‌లో నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్(కెజిఎఫ్) 2024లో ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. ఎమ్మెల్యేగా గెలిచిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కెజిఎఫ్) అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్, తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావుని కూడా ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. ఎమ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. కమ్మవారు ఏ రంగంలో ఉన్నా అక్కడ ఉన్నత శిఖరాలకు వెళ్లడంతోపాటు సేవా భ్రూవాన్ని మరువరన్నారు. పది మందికి సాయం చేయడం లేదా ఉపాధి కల్పించడం వంటివి కమ్మ సామాజిక వర్గంలో ఎక్కువగా ఉంటాయన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నవారు సొంత ప్రాంతం కోసం ఏదైనా చేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.

అరాచకం, విధ్వంసాన్ని దేశ ప్రజలకు తెలియజేయడానికే 24న ఢిల్లీలో వైఎస్సార్‌సీపీ ధర్నా..!

- వినుకొండలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త హత్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది
- విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 20 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాష్ట్రంలో ఎన్నికల తరువాత జరుగుతున్న అరాచకం, విధ్వంసాన్ని ప్రధానమంత్రి మోదీ, దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఈనెల 24వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ధర్నాలో పార్టీ పార్లమెంట్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇంచార్జులు, ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే యధేచ్ఛగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపైన దాడులు, ఇళ్ల ధ్వంసాలు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. వినుకొండలో పట్టపగలే నియోజకవర్గ కేంద్రంలోనే పెద్ద సంఖ్యలో పోలీసులు ఉండగానే వైఎస్సార్‌సీపీ మైనార్టీ కార్యకర్త రషీద్‌ను నడిరోడ్డులో అతికిరాతకంగా ముక్కలుగా నరికి చంపిన ఘటన రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఆలోచింపజేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, పార్లమెంటులో పార్టీ లీడరైన మిథున్‌రెడ్డిని ఆయన నియోజకవర్గానికి వెళ్లడానికి వీలులేకుండా హౌస్ అరెస్టులు చేయడం రెండవసారి పుంగనూరుకు వెళితే రాళ్లతో దాడిచేసి కారు, మాజీ ఎంపీ ఇంటిని తగలబెట్టడం లాంటి ఘటనలు పోలీసుల సమక్షంలో జరిగాయన్నారు. సీయం చంద్రబాబు పక్క నియోజకవర్గంలో ఇదంత జరుగడం విశేషమన్నారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కల్గిన, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిను తన నియోజకవర్గంలోకి రానీయకుండా చంద్రబాబు, లోకేష్‌లే అడ్డుకొంటూ అక్రమంగా అరెస్టులు, కేసులు పెట్టించడం జరుగుతోందని ఇది దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో మైనర్ బాలికల హత్యలు, అత్యాచారాలు జరుగుతుండటం రాష్ట్ర ప్రజలను కలవరపెడుతోందని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో రాష్ట్రంలో పార్లమెంటరీ పార్టీ నాయకులకే రక్షణలేదని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లబోతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయమని ఎవరూ అడగకూడదు, నిలదీయరాదని భయభ్రాంతులకు గురిచేసే యత్నం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 25శాతం భూముల్లో కూడా విత్తనం పడలేదని వేరుశెనగ విత్తుకోవడానికి సమయం మీరిపోతోందన్నారు. కంది విత్తనాలు, ఆముదాలు ఇవ్వలేదని, క్రాప్ కటింగ్ పరీక్షలు ప్రారంభమే కాలేదన్నారు. గత ఏడాది ఖరీఫ్, రబీ పంట కాలాల్లో ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన వాటిలో బీమా, పరిహారం ఊసే లేదని గత ఏడాది బీమా ప్రీమియం ప్రభుత్వమే కట్టిందన్నారు. పాఠశాలలు ప్రారంభమైనా తల్లికి వందనం ఊసే లేదని, రైతులకు పెట్టుబడి సాయం అందలేదన్నారు. హామీల అమలుకు ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ యం.నరసింహులు, విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సి.పి.వీరన్న, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, నాయకులు కరణం భీమరెడ్డి, బ్యూలా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టియుఏ రిజిస్ట్రార్‌గా కృష్ణయ్య నియామకం

నియామక పత్రం అందుకుంటున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

జేఎన్‌టియుఏ రిజిస్ట్రార్‌గా కృష్ణయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. జేఎన్‌టియుఏ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్ రావు నూతన రిజిస్ట్రార్‌గా కృష్ణయ్యను నియమించారు. దీంతో ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు. జేఏఎన్‌టియు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. విసి సుదర్శన్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. నూతన రిజిస్ట్రార్ కృష్ణయ్యను డైరెక్టర్లతోపాటు పలువురు ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

ఎస్‌పిని కలిసిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

అనంతపురం ఎస్పీ మురళీకృష్ణను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ శనివారం మర్యాపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎస్పీగా మురళీ కృష్ణ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బోయ గిరిజమ్మ కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై ఎస్పీతో మాట్లాడారు.

ఇష్టా రాజ్యంగా పాఠశాలలకు గుడ్లు సరఫరా..!

- అది కూడా గుర్తులు, తూకాలు లేకుండానే - వార్త పరిశీలనలో వెలుగులోకి
- జిల్లా కలెక్టర్ హెచ్చరించినా మారని ఏజెన్సీ తీరు - అన్ని తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ ఏడి నాగరాజు

గుడ్లకు కలర్ వేయలేదని, కొన్ని గుడ్లు చిన్నవిగా ఉన్నాయని చూపుతున్న కెఎస్ఆర్ హై స్కూల్ హెచ్ఎం జి.నారాయణ

గుడ్లకు కలర్ లేదని చూపుతున్న పాట్టి శ్రీరాములు హై స్కూల్ సిబ్బంది

తపోవనం హై స్కూల్‌లో కొన్ని గుడ్లకు ఉన్న కలర్, మరికొన్ని గుడ్లకు లేని కలర్

తపోవనం ప్రైమరీ స్కూల్‌లో కలర్ లేని గుడ్లు

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా గుడ్లకు వారానికి ఒక కలరు, ప్రతి గుడ్డు 50 గ్రాములు ఉన్నట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంల ఎదురుగా తూకాలు వేసి పాఠశాలలకు గుడ్డు సరఫరా చేయాల్సిన ఏజెన్సీ నిర్వహకులు ఇష్టారాజ్యంగా సరఫరా చేస్తున్నారని పలువురు హెచ్ఎంలు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో దింపిన గుడ్లలో పైన ఉన్నట్రేలలో ఉన్న గుడ్లకు మాత్రమే తూతూ మంత్రంగా కలర్‌వేస్తూ, మిగిలిన వాటికి ఎలాంటి కల్ వేయకుండా మాయం చేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ గుడ్లను పరిశీలించిన, నిబంధన ప్రకారంగా గుడ్లు సరఫరా చేయాలని హెచ్చరికలు జారీచేసినా ఏజెన్సీ నిర్వహకుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం గమనార్హం. వారానికి ఒకసారి పాఠశాలలకు వెళ్లి హెచ్ఎం లేదా టీచర్స్ ఎదురుగా గుడ్లు తూకం వేసి సరఫరా చేయాలని ప్రభుత్వ నిబంధన ఉంది. ఈ నెల 12న జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండలం వడ్డుపల్లిలోని ప్రైమరీ స్కూల్‌ని తనిఖీ చేసి అక్కడ గుడ్లను పరిశీలించి వాటికి కలర్లులేవని గుర్తించి, అన్ని చోట్ల ఇదే విధంగా ఉన్నాయా..? అని ఎండిఎం ఎడి నాగరాజును నిలదీశారు. నిబంధన ప్రకారం గా గుడ్లకు కలర్ వేసేలా చర్యలు తీసుకోవాలని ఏడిని ఆదేశించారు. అయితే శనివారం అనంత పురం పట్టణంలోని పొట్టి శ్రీరాములు హై స్కూల్, తపోవనం హై స్కూల్, తపోవనం ప్రైమ రీ స్కూల్, రాయల్‌నగర్, మహాదేవ్ నగర్, భగత్ సింగ్‌నగర్, రాజీవ్‌కాలనీలలోని ప్రైమరీ స్కూల్స్, కెఎస్ఆర్ గర్ల్స్ హై స్కూల్‌లలోని గుడ్లను వార్త సంబంధిత విద్యాశాఖ ఏడి నాగరాజు కూడా జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1694 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక లక్ష, 84 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. వారానికి ఆరు గుడ్లు ఇస్తున్నారు. ఒక గుడ్డు 50 గ్రాములు ఉండాలి. గుడ్లకు మొదటివారం బ్లూ, రెండో వారం పింక్, మూడో వారం గ్రీన్ కలర్ వేసి పరిశీలన చేయగా.. ఒక్క స్కూల్‌లో కూడా గుడ్లకు రంగులు వెయ్యలేదు. అంతేకాకుండా ఎలాంటి తూకాలు వేయకుండా కొన్ని చిన్నగా ఉన్న గుడ్లను ఏజెన్సీ నిర్వాహకులు పాఠశాలలో దింపేసి వెళ్తున్నారని ఆ పాఠశాలల హెచ్ఎంలు చెబుతున్నారు. కేఎస్ఆర్ హై స్కూల్, తపోవనం హై స్కూల్‌లలో అయితే పై ట్రేలలో ఉన్న గుడ్లకు అప్పటికప్పుడు తూతూ మంత్రంగా కలర్ వేసి, మిగిలిన కింద ఉన్నగుడ్లకు ఎలాంటికలర్ వేయకుండా, అన్నగుడ్లకు కలర్ వేసినట్లు హెచ్ఎంలను బురిడీ కొట్టించారు. సరఫరా చేసిన గుడ్లలో కొన్ని సైజు కంటే తక్కువ సైజు ఉండటాన్ని కేఎస్ఆర్ హైస్కూల్ హెచ్ఎం నారాయణ గుర్తించి ఎందుకు గుడ్లకు కలర్లు వేయలేదని, ఎందుకు కొన్ని గుడ్లు చిన్న సైజువి ఇచ్చారని ఏజెన్సీ నిర్వహకులను ప్రశ్నింగా, వారు నిర్లక్ష్యంగాసమాధానం ఇచ్చారని హెచ్ఎం వార్తకు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలల్లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, ఇక మారుమూల గ్రామంలోని పాఠశాలల్లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అర్థంచేసుకోవచ్చు, నిబంధనల ప్రకారం గుడ్లు సరఫరాచేసేలా చర్యలు తీసుకోవాలని ఎండిఎం ఏడిని కలెక్టర్ ఆదేశించినా కూడా ఆయన కలెక్టర్ ఆదేశాలను పాటించకుండా, కలెక్టర్ ఆదేశాలు అమలు చేసేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పై పాఠశాలలోని పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. ఆయన ఏజెన్సీ నిర్వహకులతో కుమ్మక్కైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనకు విరుద్ధంగా గుడ్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ ఆదేశాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ఎండిఎం ఏడిపై చర్యలు తీసుకోవాలని పలు విద్యా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సింది.

ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా పేపర్ ప్లేట్స్ మిషన్ వితరణ

- దివ్యాంగుల భవన నిర్మాణానికి కృషి చేస్తా ఎమ్మెల్యే కందికుంట..

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జులై 20 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి శనివారం వాల్మీకి పాఠశాలల అధినేత డైరెక్టర్, పవన్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అభిజ్ఞా ఫౌండేషన్ వారి తరపున దాదాపు రూ.3లక్షలకుపైగా విలువ చేసే పరికర యంత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. డివిజన్‌లోని దివ్యాంగులు అందరూ కందికుంట వెంకట ప్రసాద్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కందికుంట మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఈ పేపర్ ప్లేట్లుయంత్రాన్ని దివా ్యంగులకు వారి స్వయం ఉపాధి కొరకు విరాళంగా ప్రకటించిన అవిజ్ఞా ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భవిష్యత్తులో దివ్యాంగులకు మరిన్ని ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తామని, వారి అభివృద్ధి కొరకు ఎవరి ఆసరా లేకుండా ప్రభుత్వ నిధులతో ఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి మరిన్ని పరిసరాలకు సమర్పిస్తామని తెలియజేశారు. ప్రస్తుత భవనం శిథిలావస్తకు చేరుకుంది. త్వరలో దివ్యాంగుల భవనానికి మరింత చేయూతని అందిస్తూ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతేకాకుండా దివ్యాంగులకు స్వయం ఉపాధి ఏర్పాటకై ఒక వాటర్ ప్లాంట్ మంచి నీటి సరఫరాను ఏర్పాటు చేసి చిన్న వ్యాపార అవకాశాలకు వారి అవసర నిమిత్తమై మరిన్ని సదుపాయాలను త్వరలో రూపకల్పన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి దివ్యాంగుల సంక్షేమ సంఘం తాలూకు అధ్యక్షులు కడియం పాటి సూర్యనారాయణ చారి, వెంకటరమణ, రామాంజినేయులు, గోపాల్‌నాయక్, ఆంజినేయులు, గంగాధర్, హరి ప్రసాద్, కుటాగుల్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నీటి సమస్య తలెత్తకుండా పరిష్కరిస్తాం..

- మంత్రి సత్యకుమార్‌తో చర్చించి.. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం.. - తేదేపా నియోకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ వెల్లడి

ప్రజలతో నీటి సమస్యను గురించి అడిగి తెలుసుకుంటున్న టిడిపి నేత పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్, జులై 20 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలంలోని యోగివేమన రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. అధికారులతో కలిసి అక్కడ నెలకొన్న సమస్య గురించి ఆరా తీశారు. ప్రాజెక్టు నిర్వహణ సరిగా లేక.. నీరు వృథా అవుతోందని అధికారులు వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న రైతులు, గ్రామాల ప్రజలతో శ్రీరామ్ మాట్లాడారు. రిజర్వాయర్ నుంచి ఏఏ ప్రాంతాలకు నీరు వెళ్తోంది. ఇంకా కొన్ని ప్రాంతాలకు ఇచ్చేందుకు ఏం చేయాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. యోగి వేమన రిజర్వాయర్ నుంచి ముదిగుబ్బలో తాగునీటి సమస్య తీర్చే ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. కేవలం వర్షాధారంగా ఉన్న ఈప్రాజెక్టుకు శాశ్వత నీటి కేటాయింపులు చేసే అంశం మీద త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలుస్తామన్నారు. గత ఐదేళ్లు వైసీపీ పాలనలో కనీసం ప్రాజెక్టు నిర్వహణ కూడా సరిగా లేదన్నారు. ఇక్కడ ముందు మరమ్మత్తుచేసి, నీటివృథాను అరికట్టాలన్నారు. ఆ తర్వాత వీలైనన్ని ఎక్కువ ప్రాంతాలకు నీరు ఇచ్చే అంశం గురించి పరిశీలిస్తామన్నారు. ముదిగుబ్బ మండలంలో మూడు ప్రాజెక్టులపై ఇక నుంచి ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. జిల్లేడుబండ, చిత్రావతి రిజరజ్వాయర్ ముంపు నిర్వాసితుల కోసం తాము గతంలో పోరాడి కచ్చితంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఈ క్రమంలో భాగంగా బత్తలపల్లి మండలతంలోని సంగాల చెరువు పరిశీలనతోపాటు యర్రగుంటపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. గ్రామాల్లో రైతులను నీటి సమస్య గురించి ఆరా తీశారు. చెరువుకు నీరు వచ్చే మార్గం సరిగా లేక ఇబ్బందులుపడుతున్నామని, పంటలు సరిగా సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరామ్ రైతులతో మాట్లాడుతూ.. సంగాల గ్రామంలో చెరువులకు నీరు కావాలని రైతులు ఎప్పటి నుంచో అడుగుతున్నారని, కచ్చితంగా ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. రావుల చెరువు నుంచియర్రగుంటపల్లి మీదుగా సంగాలకు నీరు తీసుకొస్తామన్నారు. త్వరలోనే అన్ని అంశాలను మంత్రి సత్యకుమార్ యాదవ్‌తోపాటు ఇరిగేషన్ శాఖ మంత్రితో అధికారులతో చర్చించి.. సమస్యకు పరిష్కారం చూపిస్తామని పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి, చిగిచెర్ల రఘువరెడ్డి, అంబటి సనత్‌కుమార్, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'వార్త' కథనంతో స్థానిక అధికారుల్లో చలనం.. కదిలివచ్చిన జిల్లా అధికారయంత్రాంగం

- పెద్దకాలువ, దత్తాత్రేయ దేవాలయం వద్ద నీటి కుంటలను పరిశీలించిన డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి
- జిల్లా మలేరియా, లెప్రసీ. ఎద్దులపల్లి ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి
- పెద్దకాలువలో డ్రైనేజీ నిర్మూలన పనులకు శ్రీకారం

పట్టణంలోని పెద్దకాలువను పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి.,సిహెచ్‌సిలో ఎద్దులపల్లి పిహెచ్‌సి ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి.

పామిడి, జులై 20 ప్రభాతవార్త

'దోమలు బాబోయ్ దోమలంటూ బెంబేలెత్తుతున్న ప్రజలు.. చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ముందుకెళ్ళకుండా కంపుకొడుతున్న పెద్దకాలువ.. పలుచోట్ల లోపించిన పారిశుద్ధ్యం.. డ్రైనేజీ కాలువల అస్థవ్యస్థం.. జిల్లా కే ంద్రాల్లో అధికారుల నివాసాలు.. ఇక్కడకు వచ్చినా కార్యాలయాలకే పరిమితం.. నివారణ చర్యలు శూన్యం.. అంటూ శనివారం 'వార్త'లో కథనాన్ని ప్రచురించటంతో స్థానిక అధికారుల్లో చలనం మొదలవ్వగా జిల్లా అధికారయంత్రాంగం సైతం కదిలొచ్చి పలు ప్రాంతాలను పరిశీలించటం గమనార్హం. ఈఓఆర్‌డి శశికళ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బంది ఉదయం నుండే పెద్దకాలువ డ్రైనేజీ నిర్మూలన చర్యలకు శ్రీకారం చుట్టారు. కాంగ్రేస్ పాలనలో పామిడి మేజర్ పంచాయతీ నుండి నగరపంచాయతీగా ఏర్పడటం తదనంతం టిడిపి పాలకవర్గం ఎన్నికై పదవీకాలం పూర్తి కాగానే వైసీపీ పాలనలో తిరిగి గ్రామపంచాయతీగా రూపాంతం చెందినప్పటికీ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, దోమలు, పందుల సమస్యలతో నేటికీ ఇక్కడి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న నేపద్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 'వార్త' కథనాన్ని ప్రచురించటంతో ఒక్కసారిగా అధికారుల్లో చలనం మొదలై ఈఓఆర్‌డి శశికళ ఆదేశాలతో ఉదయం నుండే పట్టణంలోని పెద్దకాలువలో పారిశుద్ధ్య సిబ్బంది డ్రైనేజీ నిర్మూలించే పనులను చేస్తుండటం కొసమెరుపు.

పెద్దకాలువ నీటి కుంటలను పరిశీలించిన డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి

పోలీస్‌స్టేషన్ వద్దనున్న పెద్దకాలువ, దత్తాత్రేయ దేవాలయం సమీపంలోని నీటి కుంటలను డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువను శుభ్రం చేయిస్తూ పారిశుద్ధాన్ని నిర్మూలిస్తూ రోగాలుప్రభలకుండా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీ కాలువలు, మురుగునీటి కుంటలపై వేస్టుఆయిల్, ఆయిలబాల్స్ వేయాలని, ఎక్కడికక్కడ పారిశుద్ధ్యాని తొలగిస్తూ బ్లీచింగ్ పౌడర్ పిచికారిచేయించాలని దోమలను నివారణకు ఫాగింగ్‌చేపట్టాలంటూ ఇక్కడ అధికారి ఎవరంటూ ప్రశ్నించగా మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి వెళ్ళారని సిబ్బంది తెలియజేశారు.

నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

జిల్లా మలేరియా, లెప్రసీ. ఎద్దులపల్లి పిహెచ్‌సి ఆరోగ్య, ఆశాకార్యకర్తలతో సిహెచ్‌సీలో సమీక్షించిన డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్‌వైజర్, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఆరోగ్య పరీక్షలపై గర్భనీల్లో ఆవగాహణ పెంపొందించాలని తెలిపారు. డెలివరీ అయిన 6 వారాల వరకూ తల్లిబిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ తల్లి బిడ్డకు పాలు పట్టించిందా.. బిడ్డ పాలుతాగుతుందా లేదాఅని అడిగి తెలుసుకుంటూ నీరుసేవించాలని చెబుతూ ఆమెకు కుట్లు మానాయాలేదాచూస్తూ ఆరోగ్యసేవలపై అవగాహణకల్పించి మరణాలు సంభవించకుండా జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఇమ్యునైజేషన్ జరగాలి తల్లిబిడ్డ క్షేమంగా ఉండాలని ఈక్రమంలో అంగన్‌వాడి కేంద్రాల్లో గర్భనీలకు పౌష్టికాహారం అందుతుందా వారు అక్కడ తింటున్నారా లేదా పరిశీలిస్తూ గర్భనీలకు అనీమీయా రాకుండా చూసుకోవాల్సిన బాద్యత ఎంతైనావుందన్నారు. ఆరోగ్య సేవలను అందించిన తరువాత ఏదైనా జరుగుతే మీపై చర్యలు లేకుండా ఉపశమనం కలిగిస్తామని అసలు సేవలను అందించకుండా మీరు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం ద్వార ఏదైనా జరుగుతే ఉపేక్షించేది లేదన్నారు. ప్రభుత్వం అనేక వసతులు సౌకర్యాలను కల్పిస్తుందని అందువల్ల విధులను అంకితభావంతా నిర్వర్తించాలని హెచ్చరించారు. మలేరియామందు జూన్ అయ్యిందని ఇప్పుడు డెంగ్యూ మందు నడుస్తుందని తెలియజేస్తూ తెప్రసీ సర్వేజరుగుతుందని మలేరియా, లెప్రసీఅధికారులు, టీంతోసర్వేపై సమీక్షించి గ్రామంలో పర్యవేక్షిస్తామని డిఎంహెచ్‌ఓ బ్రమరాంభికాదేవి వెల్లడించారు. ఇదిలావుండగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చే క్రమంలో కథనాన్ని ప్రచురించి పరిష్కారానికి చొరవ చూపిన 'వార్త'కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. డిఎంఓ ఓబులు, ఎడిఎంఓ సత్యనారాయణ, టిబిఐ అనుపమజేమ్స్, డిఎంహెచ్‌ఓ సిసి మల్లిఖార్జున, సభ్ యూనిట్ అధికారి వినయ్